ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)

రంగారెడ్డి (వెస్ట్) శాఖ

ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం, 2002 క్రింద చర/స్థిరాస్తుల అమ్మకం

[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)& 9(1)తో చదువబడు]

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చర/స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత/లు మరియు హ్యూరిటీ/లు నుండి దిగువ వివరించిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"ఎటువంటి ఆవలంబన లేని"** ప్రాతిపదికన 21-06-2024న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హ్యూరిటీలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు సెక్యూర్డ్ ఆస్తుల కొరకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత/ హ్యూరిటీ	31-07-23 నాటికి రుణ బకాయి మొత్తం (రూ. లక్షలలో)	ఆస్తి వివరణ	డిమాండ్ నోటీస్ తేది	స్వాధీనతా ప్రకటన తేది	రిజర్వు ధర (రూ. లక్షలలో)	బయానా (రూ. లక్షలలో)	బిడ్ గుణకాల మొత్తం
రుణగ్రహీత: **M/s. మారుతి డెయిరీ ప్రొడక్ట్స్** 1-30-113, జయనగర్ కాలనీ, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్- 500011 **హ్యూరిటీ:** **శ్రీ వి. లక్ష్మీనారాయణ శాస్త్రి** తండ్రి సూర్యనారాయణ 45-226, NMDC కాలనీ ఈస్ట్ ఆనంద్‌బాగ్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్-500047	**1823.13**	సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, NMDC కాలనీ వద్దగల సర్వే నం. 590లో కవర్ చేయబడిన ప్లాట్ నం. 76 గల 375 చ.గజాల విస్తీర్ణపు భూమితో పాటు, దానిపై నిర్మించిన/ నిర్మించబోయే భవనంతోసహా ఇం.నం. 45-92/76 కలిగిన నివాస ఆవరణలో శాశ్వత ప్రయోజనం. సరిహద్దులు: తూర్పు: పొరుగువారి ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం. 78, దక్షిణం: రోడ్డు.	17.08.2023	02.12.2023	194.54	21.62	5.00

ఇ-వేలం తేదీ & సమయం: ఇ-వేలం **21-06-2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.45 గం. వరకు** 5 నిమిషాల సమయంగల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో పోర్టల్: **https://www.bankauctions.in** ద్వారా జరుగుతుంది.

వేలంలో పాల్గొనుటకు మరియు తమ బిడ్లను దాఖలు చేయుటకు ముందు వెబ్ పోర్టల్స్: **http://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభించే ఇ-వేలం సవివరమైన నియమ నిబంధనలను చూడవలసిందిగా ఆసక్తి గల బిడ్డర్లు సూచించబడుతున్నారు. ప్రతి టెండరుదారు అమ్మకం కొరకు నియమ నిబంధనలను అంగీకరించినట్లుగా భావించబడతారు.

బయానాను దిగువ భాతా: కెనరా బ్యాంక్, అబిడ్ రోడ్ శాఖ, అకౌంట్ నెం. 30291010002190 (IFSC కోడ్: CNRB0013029)లో NEFT/RTGS ద్వారా చెల్లించాలి.

బయానాతోపాటు టెండరు ఫారం స్వీకరణకు ఆఖరి తేది: **19-06-2024న సా.5.00 గం. వరకు.**

ఇ-వేలం టెండరు ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ **https://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభిస్తుంది. ఏవేని తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని **మొబైల్ నెం: 9959100428**పై సంప్రదించవచ్చును.

తేది: 16-05-2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

ISO 9001:2008 CERTIFIED CORPORATE

5-9-194, చిరాగ్ అలీ లేన్, P.B. No: 165, హైదరాబాద్-500 001
9866512501, 040-23201646, 23202550,23202551, ఫ్యాక్స్: (040)-23202972.
e-mail: rrw-general@tgsfc.in

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

PLOT FOR SALE

★ కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు

★ నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

LAND FOR SALE

★ శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

★ సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

FLAT FOR SALE

★ For Sale -2 BHK Flat 1025 Sft, 2nd Floor, Parking & will all amenities Lotus Residency, Bandlaguda jagir near Kalimandir, Genuine buyers Contact: 9553670786, 9700053707. NT-00993

★ 1520 Sft. 3 BHK Aptmnt / Prime Location Banjara Hills / Masabtank UDS 61 Sq.y., 4th Floor with all Amenities. 8130802244. NT-327829

HOUSE FOR SALE

★ New Maruthi Nagar, Dr. A.S. Rao Nagar, ECIL, House for Sale in 323 Sq.yds., East Face, 25 Feet Road @ 2 Cr. Ph: 9959151595. NT-328136

HOUSES AND FLATS

★ Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-327640

COMMERCIAL SPACE FOR SALE

★ Commercial BIT Opp. MICROSOFT DATA CENTER, 2420.Sq.yds. 22,000/- per Sq.yd. on Parigi Road Highway Facing Shadnagar, Negotiable on spot Registration. Ph: 9000579090 / 9154187556. NT-328149

WANTED

jobs Apply Now!

★ Wanted Insurance Executive having Min. 2 Yrs. Experience for a Reputed Hospital. Staying around Moula Ali, Hyd. are preferred. Contact: 9963101534. NT-6787

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★ 40 to 60 Ys వారికి మాత్రమే, Real Estate రంగంలో భారత దేశంలోనే ప్రథమ స్థానంలో గల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh. G.V.Reddy: 9491337309. NT-328139

★ L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

★ రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501

★ Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412. NT-327615

★ Wanted Marketing Team associates to sell Plots, Flats Villas in Hyderabad & Mumbai Highway. No Salary, Good Commission Monthly Bonazas. Hard work interest Serious people only call: 7416613247, 9394853247. NT-327623

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

JOBS

★ R.T.C X రోడ్స్ అశోక్‌నగర్ బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంటమనుషులుగా & హెల్పర్స్‌గా స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. ఫోన్: 9949338350. NT-328150

BUSINESS OFFER

★ ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు. అగ్రిమెంట్ కలదు. ఆఫీస్ అడ్రస్: నాగోల్ ఎక్స్ రోడ్. 9381721590. NT-339503

CHANGE OF NAME

★ I, SWETA PANDEY, W/o. Aniket Kumar Choubey, R/o. Kindhi Basthi, Yapral have Changed My Name to SWETA ANIKET CHOUBEY for all purposes. NT-4843

★ I, GADDAM MADHUMIKA REDDY, D/o. Gaddam Upender Reddy, R/o. Plot No. 943, Defence Colony, Sainikpuri, Medchal-Malkajgiri Dt., Hyderabad, Telangana-500 093. I Changed My Name GADDAM MADHUMIKA to GADDAM MADHUMIKA REDDY. NT-Amar

★ I, B.SIRISHA RANI also known as SIRISHA RANI BODDU, W/o. Deekonda Venkata Raghu Krishna, R/o. Flat No. 1403, Tower-1, Vasavi Brindavanam, Erragadda, Hyderabad-18, T.S. has Changed My Name as DEEKONDA SIRISHA KRISHNA for all Records. NT-97358

★ I, JANYAVULA ANURADHA RAMAKRISHNA, W/o. Janyavula Ramakrishna, R/o. Plot No. 60, Road No. 4, Threemurthy Colony, Mahendra Hills, East Marredpally, Secbad-026, TS. Changed My Name from JANYAVULA ANURADHA to JANYAVULA ANURADHA RAMAKRISHNA. NT-334202

★ నేను M సుప్రియ, W/o. గాడిపెల్లి శేషారుషి, R/o. ప్లాట్ నెం. 502, ట్రిలియం తులిప్ బ్లాక్-సి, రిచ్మండ్ పార్క్, గోల్డెన్ తులిప్ ఎస్టేట్స్, కొండాపూర్, హైదరాబాద్-500 084. గాడిపెల్లి శేషారుషితో నా వివాహం తర్వాత నేను నా పేరు గాడిపెల్లి యశ్స్వినిగా మార్చుకున్నాను. NT-327711

LOST

★ I, MIRZA BASHEER BAIG, S/o. Late Lal Mohammed Baig, R/o. H.No. 16-11-16/L/50/1, Afzal Nagar Malakpet, Hyderabad-36, T.S. have Lost My Passport bearing No. M4042686 while travelling from Afzal Nagar to TV Tower Malakpet. If found, plz. Call: 7799077101. NT-97360

★ I, VELEVELA VAMSHI KRISHNA, S/o. Venkatappa Rao, R/o. Plot No. 295, Indra Nagar Colony, Gamdham Guda, Bandlaguda Jagir, Hyderabad, Telangana State-500 091. I have Lost My Passport No. G3590228, while Renovation of My House on 30-04-2024. If anyone found, please Contact: 9666462123. NT-327713

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
బంజారాహిల్స్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

భార్యాభర్తల మధ్య వివాదం

బావమరుదుల దాడిలో గాయపడిన బావ, అతడి తల్లి

సుల్తాన్‌బజార్, మే 17: భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదం రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ జి.విజయ్ కుమార్ కథనం ప్రకారం.. బేగంబజార్ పరిధిలోని తోప్‌ఖానాకు చెందిన రామేశ్వర్(39), సంతోషికి 13 ఏండ్ల కిందట వివాహమైంది. రామేశ్వర్ కంప్యూటర్ హార్డ్‌వేర్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్నాళ్లుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. భర్తతో గొడవ పడిన ప్రతిసారి సంతోషి ఉప్పుగూడలో ఉన్న పుట్టింటికి వెళ్తుంది. పుట్టింటి వారు సర్దిచెప్పి తిరిగి అత్తారింటికి పంపించారు. ఈ నెల 2వ తేదీన సంతోషి తండ్రి ఉప్పల్‌లో ఆర్టీసీ బస్సు కిందపడి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రామేశ్వర్, అతడి తల్లి గంగాబాయి అంతిమ సంస్కారాలకు వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చారు. అయితే, రామేశ్వర్ తమ సోదరి అయిన సంతోషిని ఇబ్బందులు పెట్టడం వల్లే తీవ్ర మనోవేదనకు గురైన తండ్రి రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయాడంటూ సంతోషి సోదరులు మనసులో పెట్టుకున్నారు. తండ్రి దశదిన కర్మ కార్యక్రమాలకు సంబంధించిన వస్తువులను తీసుకువచ్చేందుకు సంతోషి, ఆమె సోదరులు హరికృష్ణ, రామకృష్ణ, ఆడపడుచు అరుణ, మరో ఇద్దరు బంధువులు కలిసి ఈ నెల 10న సాయంత్రం బేగంబజార్ మార్కెట్‌కు వచ్చి, వస్తువులు కొనుగోలు చేశారు. అనంతరం తిరుగు ప్రయాణంలో వారు రామేశ్వర్ ఇంటికి వెళ్లారు. 'నీ వల్లే మా తండ్రి చనిపోయాడు.. ఇకనైనా మా చెల్లెలిని మంచిగా చూసుకో'.. అంటూ బావమరుదులు రామేశ్వర్‌కు నచ్చచెప్పారు. తొలుత మాటలతో మొదలై.. చివరకు ఘర్షణకు దారి తీసింది. ఆగ్రహంతో రెచ్చిపోయిన భార్య సంతోషి, బావమరుదులు కలిసి బావ రామేశ్వర్, అతడి తల్లి గంగాబాయిపై కర్రలతో దాడిచేశారు. తీవ్ర గాయాలైన రామేశ్వర్, గంగాబాయిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. రామేశ్వర్ తలపై కర్రతో కొట్టడంతో 19 కుట్లు పడ్డాయి. తల్లి గంగాబాయి ఎడమ కాలు విరగడంతో ఆమె కాలుకి రాడ్ వేశారని బాధితుడు రామేశ్వర్ తెలిపారు. తనపై, తన తల్లిపై దాడిచేసి ఎనిమిది రోజులు అవుతున్నదని, దాడి చేసిన వారిని పోలీసులు ఇంకా అరెస్టు చేయలేదని రామేశ్వర్ ఆరోపించారు. దాడిచేసిన నిందితులపై సెక్షన్ 323, 506, 507 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

మనస్పర్థలతోనే గొడవలు..

ఈ ఘటన వారం రోజుల కిందట జరిగింది. అయితే, అత్త పేరుతో ఉన్న ఇన్సూరెన్స్ డబ్బుల విషయమై సంతోషి దాడి చేయించినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో ఇన్‌స్పెక్టర్ స్పందించారు. ఈ దాడిలో అలాంటిదేమీ లేదని, భార్యాభర్తల మధ్య ఉన్న మనస్పర్థలే గొడవకు కారణమని, అందువల్లే దాడి జరిగిందని ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

చావుకు దారితీసిన కొట్లాట!

అనుమానాస్పద స్థితిలో ఒక మహిళ మృతి
స్థానిక పోలీసుల దర్యాప్తుపై అనుమానం
డీసీపీని ఆశ్రయించిన బాధితులు

సిటీబ్యూరో, మే 17 (నమస్తే తెలంగాణ): ఇద్దరు మహిళలు కొట్టుకున్నారు. అందులో ఒక మహిళ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. గొడవ కారణంగానే మృతి చెందినట్టు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా.. సైదాబాద్ పోలీసులు మాత్రం ఆమె అనారోగ్యంతో మృతి చెందినట్లు పేర్కొంటూ.. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత సెక్షన్లు మార్చుతామంటూ కుటుంబ సభ్యులను స్టేషన్ చుట్టూ తిప్పించుకుంటున్నారు. ఈ ఘటన జరిగి 15 రోజులవుతున్నా.. స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మృతురాలి కుటుంబ సభ్యులు సౌత్ ఈస్ట్ డీసీపీ జానకీ దరవాత్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై సమగ్రంగా దర్యాప్తు జరుపాలంటూ డీసీపీ సైదాబాద్ ఏసీపీని ఆదేశించారు. సైదాబాద్ పీఎస్ పరిధిలోని సింగరేణి కాలనీలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సింగరేణి కాలనీలో నివాసముండే శకుంతల బాయి (60), ఆమె ఇంటిముందు కిరాణా దుకాణం నిర్వహించే సువర్ణ గత నెల 25వ తేదీ రాత్రి కొట్టుకున్నారు. దీంతో మనస్తాపానికి గురైన శకుంతల అపస్మారక స్థితిలోకి వెళ్లింది. చికిత్స పొందుతూ ఈ నెల 1న మృతి చెందింది. అయితే, గొడవ జరిగిన మరుసటి రోజు శకుంతలను దవాఖానలో చేర్పించి, సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, అయితే అనుమానాస్పద మృతిగా పేర్కొంటూ.. పోలీసులు కేసు నమోదు చేశారని వెల్లడించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఈ గొడవ కారణంగానే మృతి చెందినట్టు ఆరోపిస్తుండగా, పోస్టుమార్టం నివేదిక తరువాతే తదుపరి దర్యాప్తు చేస్తామంటూ పోలీసులు చెబుతున్నారు. సైదాబాద్ పోలీసుల వ్యవహారం అనుమానంగా ఉందంటూ బాధిత కుటుంబ సభ్యులు డీసీపీని కలిశారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా.. గొడవలో దెబ్బలు తగిలి మృతి చెందిందా.? ఆ గొడవతో మనస్తాపానికి గురైందా.? అనే అంశాలను పరిగణలోకి తీసుకొని తదుపరి విచారణ చేస్తామని బాధితులకు డీసీపీ భరోసా ఇచ్చారు. పోలీసులపై చేసే ఆరోపణలు అవాస్తవాలని, బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకోవడంలో ఎలాంటి జాప్యం లేదన్నారు. బాధితులు తనను కలిశారని, వారు చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకొని పోస్టుమార్టం రిపోర్టును తెప్పించి సమగ్రంగా దర్యాప్తు జరుపాలంటూ ఏసీపీని ఆదేశించినట్లు డీసీపీ 'నమస్తే తెలంగాణ'తో చెప్పారు.

ఆభరణాలు చోరీ చేశారంటూ..
హాకీ స్టిక్‌లతో దాడి
శ్రీజువెల్లర్స్ యజమాని అరెస్టు

బంజారాహిల్స్, మే 17: ఆభరణాలు మాయం చేశారన్న అనుమానంతో తమ సంస్థలో పనిచేస్తున్న సిబ్బందిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడిన ఘటనలో జూబ్లీహిల్స్‌లోని శ్రీ జువెల్లర్స్ యజమానితో సహా నలుగురిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్ నివాసి ఆనంద్‌కుమార్ కుప్పే (35) 12 ఏండ్లుగా జూబ్లీహిల్స్ రోడ్ నం. 36లోని శ్రీజువెల్లర్స్‌లో క్వాలిటీ కంట్రోలర్‌గా పనిచేస్తున్నాడు. పదిరోజుల కిందట శ్రీజువెల్లర్స్‌లో నిర్వహించిన ఆడిట్‌లో కొన్ని ఆభరణాలు మిస్ అయినట్లు గుర్తించారు. వాటిని ఎవరు తీశారంటూ సిబ్బందిని వాకబు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 16న సాయంత్రం 6 గంటల సమయంలో శ్రీ జువెల్లర్స్ యజమాని అభిషేక్ అగర్వాల్, స్టోర్ మేనేజర్ రామకృష్ణ, వర్క్‌షాప్ మేనేజర్ రాజేశ్ వ్యాస్‌తో పాటు టి.సతీశ్ కలిసి అనంద్‌కుమార్‌తో పాటు అతడి అసిస్టెంట్ సంతోష్‌రావును గదిలో బంధించి ఆభరణాలను మీరే చోరీ చేశారంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పినా వినిపించుకోకుండా హాకీ స్టిక్స్, బెల్ట్‌లతో విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడు ఆనంద్‌కుమార్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఐపీసీ 342, 324, 348 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. శ్రీజువెల్లర్స్ యజమాని అభిషేక్ అగర్వాల్, రామకృష్ణ, రాజేశ్ వ్యాస్, సతీశ్‌ను అరెస్టు చేశారు.

ఎమ్మెల్యే కారు నంబర్‌తో
మరో వ్యక్తి చలామణి
పేట్ బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదు

కుత్బుల్లాపూర్,మే 17: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కారు నంబర్‌తో మరో వ్యక్తి వాహనం చలామణి అవుతోందని ఎమ్మెల్యే వ్యక్తిగత పీఏ పేట్ బషీరాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 11న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సెల్‌ఫోన్‌కు ట్రాఫిక్ విభాగం నుంచి ఓ మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ చూడగా.. సూర్యపేట ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఈ నెల 9వ తేదీ ఉదయం 10.11 గంటల సమయంలో అతివేగంతో దూసుకెళ్లడంతో ఫైన్ వేసినట్లు ఉంది. ఒక ఫొటోను కూడా పంపించారు. ఆ ఫొటోను ఎమ్మెల్యే పరిశీలించగా.. ఆయన జీఎంసీ సియరా బ్లాక్ కలర్ వాహనం కాకుండా, ఫొటోలో వోక్స్ వ్యాగన్ వైట్ కలర్ కారు కనిపించింది. ఎమ్మెల్యే కారు నంబర్‌తో మరో వ్యక్తి చలామణి అవుతున్నాడని గుర్తించారు. ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే పీఏ ఆదిత్యరావు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆభరణాల డిజైనింగ్ సంస్థలో చోరీ

బంజారాహిల్స్, మే 17: ఆభరణాల డిజైనింగ్ సంస్థలో వస్తువులు మాయమైన ఘటనలో యువతిపై కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం.10లో ఉన్న కలోన్ డిజైన్ ఆభరణాల డిజైనింగ్ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది బ్యాగులను తనిఖీ చేస్తున్న సమయంలో.. పూర్ణిమ అనే యువతి బ్యాగులో గోల్డ్ ప్లేటెడ్ చెవి రింగులు కనిపించాయి. వాటి గురించి ప్రశ్నించగా.. తన సోదరికి చెందినవిగా బదులిచ్చింది. మరుసటి రోజు స్టోర్‌లో ఉన్న కొన్ని ఇయర్ రింగ్స్, ఉంగరాలు మాయమైనట్టు గుర్తించిన నిర్వాహకురాలు సంయుక్త వల్లూరి అందరినీ వాకబు చేసింది. చివరగా పూర్ణిమపై అనుమానం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుమారు రూ.2.63 లక్షల సొత్తు మాయమైనట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ దాడులు
నకిలీ డాక్టర్లపై ఠాణాలో ఫిర్యాదు.. కేసు నమోదు

ఎర్రగడ్డ, మే 17: మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం బోరబండలో ఆకస్మిక దాడులు జరిపారు. ఎన్‌ఆర్‌పురం సైట్-3లో ఎంబీబీఎస్ సర్టిఫికెట్ లేకుండానే డాక్టర్లుగా చలామణి అవుతున్న రాజమౌళి, ఉదయకుమార్ అనే వ్యక్తులు వెంకటేశ్వర క్లినిక్, ఏయూర్ హెల్త్‌కేర్ పేర్లతో దవాఖానలు నడుపుతున్నారు. సదరు దవాఖానలపై దాడులు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు రాజమౌళి, ఉదయకుమార్‌పై బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెల్లవారుజామున పాలు లోడ్ చేస్తుండగా..

మాదాపూర్, మే 17: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కథనం ప్రకారం.. దారు శ్రీనివాస్ (35), రాఘవులు పాల వ్యాపారులు. శుక్రవారం తెల్లవారు జామున రోడ్డు ప్రక్కన శ్రీనివాస్ పాలు అమ్ముతుండగా.. పాల లోడింగ్ కోసం వాహనాన్ని ఆపి, రాఘవులు రోడ్డుపై నిలబడ్డాడు. రాజేశ్ అనే వ్యక్తి మద్యం మత్తులో కారులో హైటెక్ సిటీ నుంచి జూబ్లీహిల్స్ వైపు అతి వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన పాలను లోడ్ చేస్తున్న శ్రీనివాస్, అతడి పక్కనే ఉన్న రాఘవులను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్, రాఘవులుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు సమీపంలో ఉన్న ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్ చికిత్స పొందుతూ మృతి చెందగా.. రాఘవులు గాయాలతో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సత్యనారాయణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆయుర్వేదిక్ ముసుగులో
అలోపతిక్ ఔషధాలు

సిటీబ్యూరో, మే 17 (నమస్తే తెలంగాణ): ఆయుర్వేదిక్ ముసుగులో అలోపతి ఔషధాలను విక్రయిస్తూ.. రోగులను మోసగిస్తున్న 'సంపూర్ణ ఆయుర్వేద నిలయం'పై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు జరిపారు. డీసీఏ డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఘట్‌కేసర్‌లోని సంపూర్ణ ఆయుర్వేద నిలయంలో డయాబెటిక్ రోగులకు చికిత్స చేస్తూ.. రోగులకు ఆయుర్వేద మందులకు బదులుగా అలోపతిక్ మందులు ఇచ్చి మోసగిస్తున్నారు. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు శుక్రవారం సంపూర్ణ ఆయు